APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 11 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 305 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



తిరుమలలో కొనసాగుతున్న రద్దీ 2 లో..



మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్ 2 లో..



## ఏం చెప్తారు!

- నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్
- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

2 లో..



పాక్ ఉగ్రవాద చర్యలను

## ఏమాత్రం సహించం

- ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం
- విదేశాంగ మంత్రి జైశంకర్ ఘాటు హెచ్చరికలు

2 లో..



2 లో..


## కొమ్మినేని కేసులపై కోర్టు ఆగ్రహం

- డీఎస్పీ, ఎస్పీకి మెమో జారీ!
- ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ఈ కేసుకు ఎలా వర్తిస్తుంది?
- తప్పుడు సెక్షన్లు నమోదు చేశారన్న ఆరోపణలకు బలం

# భట్టి విక్రమార్కకు హోం మినిస్ట్రీ

## మంత్రుల శాఖల్లో మార్పులు!

- ఉత్తమ్‌కు హైకమాండ్ పిలుపు
- భట్టి శాఖ మారబోతుందా?
- రెడ్ల ఆధిపత్యం తగ్గించటమే లక్ష్యంగా అధిష్ఠానం పావులు కదుపుతోందా?
- ఢిల్లీలో ఏం జరుగుతోంది.
- ఎవరి మంత్రి పదవి ఊడుతుంది?
- కాంగ్రెస్ హైకమాండ్ మంత్రుల శాఖలను తొలగించే యోచన?
- స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీగెలుపు
- స్థానిక ఎన్నికలే కీలకమా ?
- జిల్లాల అధ్యక్షులతో పాటు నేతలతో మీనాక్షి గతంలోనే చర్చలు



ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :

తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి విస్తరణలో భాగంగా కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం పూర్తయింది. శాఖల కేటాయింపుపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మూడు స్థానాలు ఖాళీగా ఉంచి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, వివేక్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు సీఎం రేవంత రెడ్డి. ఈ నేపథ్యంలో, కొత్త మంత్రులకు ఏయే శాఖలు దక్కుతాయన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే, పాత మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పుల అంశం కూడా చర్చనీయాంశంగా నిలిచింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి ఏఐసీసీ నాయకులతో సమాలోచనలు చేస్తున్నారు. మంత్రివర్గంలో రెడ్డి సామాజికవర్గాని కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేదన్న విషయం కన్నా హెూలు మొత్తంమీద రెడ్ల ఆధిపత్యాన్ని తగ్గించటమే లక్ష్యంగా అధిష్ఠానం పావులు కదిపినట్లు అర్థమవుతోంది. ఈకారణంగానే రేవంత్ రెడ్డి ఎంత పట్టుబట్టినాకోరుకున్న రెడ్డి ఎంఎల్ఏలను

మిగతా 2వ పేజీలో..

# పీసుతనమే శరణ్యం!

## ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే రేవంత్ సర్కార్ బోల్తా!

- క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై భారీగా తగ్గిన నిధులు
- ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ ఆదాయం లక్ష్యానికి ఆమడదూరం
- కఠిన ఆర్థిక క్రమశిక్షణ దిద్దుబాటు చర్యలు లేకుంటే పరిస్థితి ఘోరం!



చెన్నూరి అన్వేషి, ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :

ఆదాయం పెంపు మార్గాలపై దృష్టి పెట్టకపోవడంతోనే ప్రతి ఏటా ఆదాయం పడిపోతున్నదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది. ఆర్థిక సంవత్సరం మొదటి నెలలోనే భారీగా రెవెన్యూ లోటు రావడం అసాధారణమైనది. ఇది ఆందోళన కలిగించే అంశమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా రేవంత్‌రెడ్డి సర్కారుకు 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే బోణీ సరిగాలేదు. చిల్లర ఖర్చులకు నకనకలాడాల్సినపరిస్థితి ఏర్పడింది. వచ్చే ఆదాయానికి చేసే ఖర్చుకు పొంతన లేదు. ఆలస్యంగానైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెల అయిన ఏప్రిల్-2025 జమా ఖర్చుల ను కాగ్‌కు జూన్‌లో సమర్పించింది. వాటిని పరిశీలిస్తే మొదటి నెలలోనే రూ.4023.11 కోట్ల రెవెన్యూ లోటు ఉన్నట్లు రిపోర్ట్ స్పష్టం చేసింది. ఖర్చులకు కోసం భారీ ఎత్తున అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వానికి ఏప్రిల్ నెలలో రూ.10,916 కోట్ల ఆదాయం వస్తే రూ.16,466 కోట్లు ఖర్చు చేసింది. దీంతో ఖర్చులకు డబ్బులు లేక ఏకంగా రూ. 5230 కోట్ల అప్పు చేసింది. గత ఏడాది ఏప్రిల్ నెలలో రూ.2246.62 కోట్ల అప్పు తెస్తే ఈ ఏడాది అది ఏప్రిల్‌లో అది రూ.5230 కోట్లు ఉండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాదికి బడ్జెట్‌లో రూ.2,738 కోట్ల మిగులు చూపించింది. కానీ ఏప్రిల్‌లోనే ఏకంగా రూ.4,023 కోట్ల లోటులోకి వెళ్లడం రాష్ట్ర ఆరోగ్య స్థితికి మంచిది కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై భారీ తగ్గిన నిధులు**

ఖర్చులు అమాతం పెరగడంతో రేవంత్ సర్కారు క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై బాగా తగ్గించింది. సంపద సృష్టించాలంటే ఏ ప్రభుత్వాలైనా క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పైనే ఎక్కువ ఖర్చు చేయాలి కానీ దీనికి విరుద్ధంగా ప్రస్తుత ఖర్చుల విధానం ఉంది. గత ఏడాది ఏప్రిల్ నెలలో మూల ధన పెట్టుబడి రూ.3060.09 కోట్లు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.1134.69 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇది రూ.36,500 కోట్ల వార్షిక క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ లక్ష్యంలో 3.3శాతం మాత్రమే. గత ఏడాదికంటే అమాంతం రూ.1925.40 కోట్ల నిధుల ఖర్చు తగ్గించింది. ఇది ఎంత మాత్రం మంచిది కాదని,

మిగతా 3వ పేజీలో..

# బస్‌పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా

హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై

మిగతా 2వ పేజీలో..



# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

విజయవాడ :

మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి

మిగతా 3వ పేజీలో..

## హైకోర్టులో హరీష్‌రావుకు ఊరట

ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు




2 లో..

## 14న గద్దర్ అవార్డుల వేడుక

ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక

2 లో..



## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

జై బాపు జై భీమ్ జై సంవిధాన్'లో పిసిసి చీఫ్

2 లో..



## సదరం సర్టిఫికెట్ల జారీకి వైద్య పరీక్షలు

మంత్రి డాక్టర్ సీతక్క వెల్లడి

2 లో..



# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖ సమీక్ష

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :

నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ.20కోట్లు కేటా యించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బం దులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమ స్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం

మిగతా 3వ పేజీలో..



# ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే

- ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు
- గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి
- ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క

హైదరాబాద్- నీలగిరివార్త :

ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం సీతక్క అధ్యక్షతన మాసబ్‌ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో

మిగతా 3వ పేజీలో..



# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు తక్షణమే డిపిఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు

హైదరాబాద్- నీలగిరివార్త :

హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉప ముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈ నెల 14న గద్దర్‌ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్



**గజ్వేల్- నీలగిరివార్త :** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీ కరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై అప్పడే రాజకీయాలు
- సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు

**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# కొమ్మినేని కేసులపై కోర్టు ఆగ్రహం

- డీఎస్పీ, ఎస్పీకి మెమో జారీ!
- ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ఈ కేసుకు ఎలా వర్తిస్తుంది?

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై నమోదైన కేసులో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు సెక్షన్ 356(2) సెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఈ కేసుకు ఎలా వర్తిస్తుంది? అని న్యాయమూర్తి పోలీసులను సూటిగా ప్రశ్నించారు. గతంలో హెచ్చరించినప్పటికీ మళ్ళీ అవే సెక్షన్లను ఎలా నమోదు చేస్తారని నిలదీశారు. ఈ విషయంపై డీఎస్పీ ఎస్పీకి మెమో జారీ చేశారు. కొమ్మినేని తరపు న్యాయ వాదులు కేసు నమోదైన డిబేట్‌కు సంబంధించిన వీడియోను న్యాయమూర్తికి చూపించారు. దీనితో కొమ్మినేనిపై తప్పుడు సెక్షన్లు నమోదు చేశారన్న ఆరోపణ లకు బలం చేకూరింది. న్యాయమూర్తి జోక్యం ఈ కేసులో కీలక మలుపుగా మారింది.

# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు,కాంగ్రెస్ నుంచి హరికృష్ణ,బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు.తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్బంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖామంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

- ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం
- విదేశాంగ మంత్రి జైశంకర్ ఘాటు హెచ్చరికలు

**బ్రసెల్స్ :** ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీభారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్ర మంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికా రులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తా రని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశా లకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగ రంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..




చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు-కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

జై బాపు జై భీమ్ జై సంవిధాన్'లో పిసిసి చీఫ్



**హైదరాబాద్ :** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు పొడిచే విధంగా ప్రధాని, అమిత్‌షా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. అధికారమే పర మావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవ హారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జైబాపు జైభీమ్ జైసంవిధాన్' చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

# భట్టి విక్రమార్కకు హోం మినిస్ట్రీ

మొదటి పేజీ తరువాయి

మంత్రులుగా తీసుకోలేక పోయారు మామూలుగా ఏ ప్రభుత్వంలో అయినా రెడ్లు కీలకపాత్ర పోషిస్తారన్న విషయం తెలిసిందే. జనాభా దామాషాతో సంబంధం లేకుండా ఎంఎల్ఏ టికెట్లు పొందటం లో, గెలిచిన తర్వాత మంత్రివర్గంలో రెడ్లకు మంచిప్రాధాన్యత దక్కుతోంది సమైక్య రాష్ట్రాన్ని పక్కనపెట్టి తెలంగాణలో కేసీఆర్ మంత్రివర్గంలో తీసుకున్నా ఈవిషయం స్పష్టంగ కనబడుతుంది. కేసీఆర్ మంత్రివర్గం లో 6 మంది రెడ్లు మంత్రులుగా పనిచేశారు. 2014-23 మధ్యకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయిని నర్సింహారెడ్డి, గుంటకళ్ళ జగదీశ్వరరెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, చర్లకోల లక్ష్మారెడ్డి, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మంత్రులుగా పనిచేశారు.పోచారంను మంత్రిపదవి నుండి తప్పించినా కీలకమైన స్పీకర్ పదవిలో కూర్చోబెట్టారు. 18 మంది ఉండే క్యాబినెట్లో కేసీఆర్ కూడా ఆరుమంది రెడ్లకు అవకాశం ఇచ్చారంటేనే రెడ్ల హవా ఏ స్థాయిలో నడిచిందో అర్థంచేసుకోవచ్చు. తాను లేకపోతే అసలు తెలంగాణ రాష్ట్రమే లేదని అనుకునే కేసీఆర్ కూడా ఆరుగురు రెడ్లను మంత్రులుగా తీసుకున్నారు. అలాంటిది ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రెడ్లసంఖ్య రేవంత్‌తో కలుపుకుని నాలుగుకు మాత్రమే పరిమితమైందంటే అర్థమేంటి ? ఉద్దేశ్యపూర్వకంగానే అధిష్ఠానం రెడ్ల ఆధిపత్యానికి బ్రేకులు వేసినట్లు అర్థమవుతోంది. తాజా విస్తరణలో రేవంత్ మార్క్ కన్నా అధిష్ఠానం ఛాయిసే ఎక్కువగా కనబడుతోంది. విస్తరణలో నిజామాబాద్ జిల్లా బోధన్ ఎంఎల్ఏ సుదర్శనరెడ్డి కోసం రేవంత్ చాలా పట్టుబట్టినట్లు పార్టీవర్గాల సమాచారం. అయితే అధిష్ఠానం మాత్రం రేవంత్ ఒత్తిడికి తలొంచలేదని పార్టీ వర్గాలు చెప్పాయి. ఒత్తిడికి తలొంచకపోగా ఎస్సీల్లో ఇద్దరిని(మాలంమాదిగ)తో పాటు బీసీ(ముదిరాజ్)ను తీసుకోవాలని స్పష్టంగ చెప్పినట్లు తెలుస్తోంది. విస్తరణలో ఎవరిని తీసుకోవాలో కూడా రేవంత్‌కు అధిష్ఠానమే సూచించినట్లు తెలిసింది. ఒకవిధంగా చెప్పాలంటే తాజా విస్తరణపై రేవంత్ ముద్ర కన్నా అధిష్ఠానం ముద్రే ఎక్కువగా ఉంది. అందుకనే విస్తరణ సందర్భంగా రేవంత్ మొహంలో సంతోషం కన్నా నిరాసక్తతే ఎక్కువగా కనబడింది.

**స్థానిక ఎన్నికలే కీలకమా ?**

అధిష్ఠానం ఆలోచనల ప్రకారం రెండు అంశాలు కీలకంగా అర్థమవుతోంది. అవేమిటంటే ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా రెడ్ల ఆధిపత్యాన్ని వీలైనంతగా తగ్గించటం.రెండోది ఏమిటంటే తొందరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీగెలుపు లక్ష్యంగా వీలైనంతలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాలకు పెద్దపీట వేయటం. మంత్రివర్గంలో రెడ్లు నలుగురుంటే ఎస్సీల్లో స్పీకర్‌తో కలుపుకుని ఐదుగురు, బీసీలు ముగ్గురు, ఎస్టీ ఒకరున్నారు. తాజాగా ప్రకటించిన పార్టీపదవుల్లో కూడా బడుగు, బలహీన వర్గాలకే అధిక ప్రాధాన్యత దక్కటం ఇందులో భాగమనే అనుకోవాలి. పీసీసీకి 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధన కార్యదర్శులను అధిష్ఠానం ప్రకటించింది. 27 మంది ఉపాధ్యక్షుల్లో 8 మంది బీసీలు, ఐదుగురు ఎస్సీలు, ఇద్దరు ఎస్టీలకు చోటు దక్కింది. అంటే 27 మంది ఉపాధ్యక్షుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలే 15 మందున్నారు. అలాగే 69 మంది ప్రధాన కార్యదర్శుల్లో 26మంది బీసీలు, ఎస్సీలు తొమ్మిదిమంది, ఎస్టీనేతలు నలుగురికి అవకాశం దక్కింది.69 మంది ప్రధాన కార్యదర్శు ల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ నేతలే 39 మంది ఉన్నారు.

**సీనియర్ నేతలతో మీనాక్షి చర్చలు**

జిల్లాల అధ్యక్షులతో పాటు సీనియర్ నేతలతో తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అనేకసార్లు చర్చలు జరిపారు. మంత్రివర్గ విస్తరణతో పాటు పార్టీ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు ప్రాధాతన్య ఇవ్వటంతో పాటు సీనియరిటీని కూడా పరిగణలోకి తీసుకోవాలని మీనాక్షి అగ్రనేతలకు రిపోర్టు ఇచ్చినట్లు పార్టీవర్గాల టాక్. చూడబోతే రేవంత్ సిఫారసుల కన్నా మీనాక్షి రిపోర్టునే అధిష్ఠానం పరిగణలోకి తీసుకున్నట్లు కనబడుతోంది. స్థానికసంస్థల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న అధిష్ఠానం బీసీ, ఎస్సీ, ఎస్టీ నేతలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది.

**ఉత్తమ్‌కు హైకమాండ్ పిలుపు**

క్యాబినెట్ లో కొత్తగా చోటు దక్కించుకున్న మంత్రులకు ఎలాంటి శాఖలు ఇస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.ఇదే విషయంపై అధిష్ఠానం తో చర్చించేందుకు రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు సీఎం రేవంత్. ఇపుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. ఈ రోజు సాయంత్రం ఉత్తమ్ ఢిల్లీకి వెళ్లనున్నారు.

**ఢిల్లీలో అసలేం జరుగుతోంది.**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడంతో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో కీలక మార్పులు జరుగుతాయనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర క్యాబినెట్ లో కీలక మార్పులుంటాయని తెలుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ పలువురి మంత్రుల శాఖలను తొలగించే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే జూన్ 8న ప్రమాణం స్వీకారం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ ,వాకిటి శ్రీహరిలకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్ఠానం సీఎం రేవంత్,ఉత్తమ్ తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎవరికి ఏ శాఖ ఇస్తే బాగుంటుంది? ఢిల్లీలో ఏం జరుగుతోంది.ఎవరి మంత్రి పదవి ఊడుతుంది అనేది సీఎం, మంత్రి ఉత్తమ్ తో చర్చించనున్నారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ,రాహుల్ గాంధీ. అలాగే కేబినెట్ లో ఖాళీగా ఉన్న మరో మూడు మంత్రి పదవులు భర్తీపై కూడా చర్చించనున్నారు. మంత్రివర్గంలో చోటు వస్తుందని ఆశించిన పలువురు సీనియర్లు అలక మీద ఉన్నారు. వీరిని రాష్ట్ర కాంగ్రెస్ ఇప్పటికే బుజ్జగించింది. ఈ విషయం కూడా హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు సీఎం. సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్ ఢిల్లీ వెళ్లడంతో ఢిల్లీలో ఏం జరుగుతోంది.ఎవరి మంత్రి పదవి ఊడుతుంది.ఎవరి శాఖలు మారుతాయని జోరుగా చర్చించుకుంటున్నారు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు.

# సదరం సర్టిఫికెట్ల జారీకి వైద్య పరీక్షలు

మంత్రి డాక్టర్ సీతక్క వెల్లడి

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా 38 ఆసుపత్రుల్లో సదరం సర్టిఫికెట్ల జారీ కోసం అంగవైకల్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇందుకోసం ఒక్కో ఆసుపత్రికి రూ.10 లక్షల చొప్పున మొత్తం 3.8 కోట్లను విడుదల చేశామని తెలిపారు. సదరం సర్టిఫికెట్ల జారీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన కారణంగా అర్హులు చాలా మంది నష్టపోయారని తెలిపారు. బేగంపేటలోనిటూరిజం ప్లాజాలో సదరం ధ్రువీకరణ పత్రాల కోసం వైకల్య గుర్తింపుపై డాక్టర్లకు మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ సీతక్క గత అనుభవాల దృష్టిలో దివ్యాంగుల్లో వైకల్యాన్ని గుర్తించేందుకు డాక్టర్లకు రాష్ట్ర చరిత్రలో మొదటి సారి వర్క్ షాపును నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ ఇవ్వకపోతే వారికి తీవ్ర అన్యాయం చేసినట్టు- అవుతుందని అన్నారు. ఈ సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. చేయూత పెన్షన్, ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, స్వయం ఉపాధి పథకాలకు సదరం సర్టిఫికెట్ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని వివరించారు. అందుకే డాక్టర్లు మానవతను జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. దివ్యాంగులకు ఆత్మగౌరవం దక్కాలంటే డాక్టర్లు పక్కాగా పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు.

# భార్యపై అనుమానంతో హత్య

పోలీసులకు లొంగిపోయిన హంతకుడు

**హైదరాబాద్ :** కలకాలం తోడు నీడగా ఉండాల్సిన భర్త అనుమానంతో భార్యను కడతేర్చాడు. వివాహేతర సంబంధం ఉందనే కారణంతో భార్యను చున్నీతో ఉరివేసి చంపాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్‌లో చోటుచేసుకుంది. భార్యను చంపిన తర్వాత భర్త పోలీసులకు లొంగిపోయాడు. తన భార్యను తానే చంపినట్లు పోలీసులకు చెప్పాడు. కేసు నమోదు చేసుకున్న సరూర్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. తూర్పుగోదావరి కొమ్మనపల్లికి చెందిన భార్య భర్తలు మరియాదాస్, అమృత పొట్టకూటికోసం హైదరాబాద్ వచ్చారు. గత మూడేళ్లుగా సరూర్‌నగర్‌లో ఉంటున్నారు. వివాహేతర సంబంధాలపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. మంగళవారం అమృత ఫోన్ మాట్లాడుతుండగా.. మరియాదాస్ గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య గొడవ పెద్దది కావడంతో మరియాదాస్ కోపోద్రిక్తుడయ్యాడు. మెడకు చున్నీ బిగించి భార్య అమృతను చంపేశాడు. అమృతను చంపిన తర్వాత మరియాదాస్ నేరుగా సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి మరియాదాస్‌ను అరెస్ట్ చేశారు.

# బస్‌పాస్ ధరల పెంపుపై నిరసన

మొదటిపేజీ తరువాయి..

ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి**




నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 10 :
నారాయణఖేడ్ పట్టణంలోని డిపో మేనేజర్ కార్యాలయం ముందు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 10 లక్షలకు పైగా పేద,మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళుతుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు 400 ఉన్న బస్ పాస్ చార్జిని 600 కు పెంచుతూ మూడు నెలల ప్యాకేజీని 1200 నుంచి 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్సు చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్రప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ కూడా పెంచాలని ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి అశోక్, పుప్పాల అబి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీరు లేక అల్లాడుతున్న లక్ష్మీపురం

**స్పందించని అధికారులు .. ఇబ్బందులు పడుతున్న ప్రజలు**







చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి
మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడంతో తాగు నీటికి మహిళలు, ప్రజాలు అల్లాడి పోతున్నారు. ఎం.పి.యు.పి. స్కూల్ వద్ద వున్న మెయిన్ ట్రాన్స్ పార్మర్ రెండు రోజుల నుండి ఒక పేస్ కాలిపోయి మొత్తం గ్రామంలో వున్న మూడు హౌసింగ్ కుళాయి నిమిత్తం ఏర్పాట్లు చేసిన మూడు 5 హెచ్.పి. మోటార్లు నిలిచిపోయయి. ఎస్సీ కాలని రైస్ మిల్లు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన 40 కె.వి. ట్రాన్స్ఫర్మర్ మొదటివారంలోనే కాలిపోయింది. చిన్న రామాలయం వీధిలో గల 15 కేవీ ట్రాన్స్ఫర్మర్ ఏడాది క్రితమే కాలిపోయింది. పెద్ద రామాలయం మహాదేవ నానాజీ ఇంటి వద్ద కాలిపోయి పది నెలలు అయింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో కాలిపోయిన ట్రాన్స్ఫర్మర్లను పట్టించుకోకపోవడంతో 40,000, .. 90,000 ఎల్. త్రాగు నీటి టాంక్ ల యందు నీరు నిల్వ లేక ప్రజలు, మహిళలు చేతి బోరుల వద్ద క్యూలు కడుతున్నారు. తక్షణమే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గ్రామంలో కాలిపోయింది విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను పునరుద్ధరించ వలసిందిగా గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు.

# మహిళలంటే వైసిపికి చులకన ఎక్కువ


**టిడిపి మహిళా నేతలు**




అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి
ఆంధ్రుల రాజధాని అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను కించపరుస్తూ చేసిన వాక్యాలను ప్రసారం చేసిన సాక్షి మీడియాను రద్దు చేయాలి , జగన్ షేమ్ షేమ్ , సైకోలకి వత్తాసు పలుకుతున్న జగన్ డౌన్ డౌన్ , భారతి మౌనం వీడాలి , జగన్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి వంటి నినాదాలతో మహిళలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత,తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గనగల్ల సత్య, దవల విజయ్ కుమార్, అవ్వకాంతం, హారతి, తదితర మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో రెండు నుండి మూడు వర్గాలుగా చీలిన కాంగ్రెస్ పార్టీ

- స్థానిక ఎన్నికల ముందే మండలం మరియు గ్రామస్థాయి అధ్యక్షుల పేర్లు ఖరారు చేసేన లేదా
- ప్రస్తుత మండల అధ్యక్షుడిపై అసహనంతో ఉన్న కార్యకర్తలు సీనియర్ నాయకులు
- మండలమే కాక ప్రతి గ్రామం నుండి పదుల సంఖ్యలో అధ్యక్ష పోటీకి దరఖాస్తులు
- మండలంలో నిర్వహించే సభలకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదు అంటున్న అన్ని వర్గాల కాంగ్రెస్ కార్యకర్తలు
- పేరుకే ఇందిరమ్మ కమిటీలు
- కొత్తగా అధ్యక్షుల పేర్లను ఎప్పుడు ఖరారు చేస్తారు
- ప్రస్తుత అధ్యక్షుల పనితీరుకు పార్టీలో ఉండలేక బయటికి వెళ్లలేక ఏమి తోచని స్థితిలో కార్యకర్తలు
- మండలంలోని పార్టీ రెండు నుండి మూడు వర్గాలుగా చీలిన వైనం



ఎల్కతుర్తి జూన్ 10 నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండలంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధ్యక్షుల దరఖాస్తులు మళ్లీ కొత్తగా తీసుకోవడం మండలంలో హాట్ టాపిక్ గా మారింది ఈ విధంగా కాంగ్రెస్ పార్టీలో మండలమే కాకుండా ప్రతి గ్రామాల నుండి పదుల సంఖ్యలో దరఖాస్తులు రావడం గమనార్హం అంతేకాకుండా మండలంలో కాంగ్రెస్ పార్టీ రెండు నుండి మూడు వర్గాలుగా విడిపోవడం జరిగింది ప్రస్తుతం ఉన్న మండల అధ్యక్షుడు పై పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు చాలా అసహనం కనబరుస్తున్నారు పార్టీ కార్యక్రమాలకు సభలకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదు అంటున్నారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రతి ఊరిలో వేసినటువంటి ఇందిరమ్మ కమిటీలు వారికి నచ్చిన విధంగా వేసుకుని చివరికి వారే ఏకాభిప్రాయం తీసుకుని పేర్లను ఖరారు చేశారు అని అధ్యక్షులపై మండిపడుతున్నారు కొత్తగా తీసుకున్నటువంటి దరఖాస్తుల నుండి నూతన అధ్యక్షులను ఎప్పుడు ఖరారు చేస్తారు ఏ విధంగా చేస్తారు స్థానిక ఎన్నికలు జులై చివరి వారంలో ఉంటాయని సమాచారం రావడంతో మరి స్థానిక సంస్థల ఎన్నికల ముందే చేస్తారా లేదా అని మండలంలోని కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు ప్రస్తుత గ్రామస్థాయి అధ్యక్షుల పనితీరుకు విసుకు చెందిన పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు ఉండలేక బయటికి వెళ్లలేక ఏమి దిక్కు తోచని స్థితిలో ఉన్నారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో రెండు నుండి మూడు వర్గాలుగా విడిపోయినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చూసి ప్రజలకు కూడా పార్టీపై నమ్మకం లేకుండా పోతుంది ఇది ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బ తగిలే అవకాశం ఉంది.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుంది**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గ్రాండ్లో జరిగిన వేములవాడ నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా గెలవడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ల పాత్ర మరువలేనిదనీ తెలిపారు అనాడు పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం పై దొరల పాలనకు చరమగీతం పడండి అని చెప్పిన సందేశాన్ని గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికీ చెరవేసింది సోషల్ మీడియా వారియర్స్ అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మందుకు పోతున్న సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు సోషల్ మీడియా వారియర్స్ చెరవేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు తెరిస్తే బిఆర్ఎస్ పార్టీ దుబాయ్ కేంద్రంగా వాట్స్ అప్ యూనివర్సిటీలను తెరిచి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఏప్పటికప్పుడు తిప్పి కొట్టాలని పేర్కొన్నారు కష్టపడ్డవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు దానికి నిదర్శనమే సోషల్ మీడియా వారియర్స్గా ఉన్న వారికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లుగా నియమించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జ మల్లేష్, జిల్లా కోకన్వీనర్ కనికరపు రాకేష్ వేములవాడ పట్టణ కన్వీనర్ ఎర్ర శ్రావణ్ వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్ని మండలాల కోఆర్డినేటర్లు గ్రామ శాఖ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# విలాసాగర్ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట

**10 నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండలం విలాసాగర్ లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ శంకరమ్మ ఆదేశాల మేరకు పదవ తేదీ నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్స్ వజ్రమ్మ శైలజ కవిత లక్ష్మీ రాజేశ్వరి ఆయమ్మలు మిగతా తల్లులు హాజరైనరు ప్రైవేటు వద్దు అంగన్వాడే ముద్దు అనే నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది అంగన్వాడి స్కూళ్లలో మూడు సంవత్సరాల దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పరిరక్షణ చేస్తూ చిన్నారులను చూసుకుంటామని మరియు బాలింతలు గర్భిణీ స్త్రీలకు కూడా పౌష్టి ఆహారము ఇస్తున్నామని అంగన్వాడీ టీచర్లు తెలిపారు.

# కులగణనలో జాప్య మెందుకు? అంత సమయ మెందుకు?

**2027 లో కాదు 2025 లోనే మొదలెట్టి**

**2026 లో పూర్తి చెయ్యాలని కేంద్రానికి విజ్ఞప్తి**

**2027లో దేశవ్యాప్తంగా కులగణన ప్రక్రియ ప్రారంబిస్తామన్న కేంద్ర ప్రకటన బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి కల్గిస్తున్నందున పునరాలోచన చెయ్యాలి**

**పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
దేశవ్యాప్తంగా జనగననతో పాటే కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడాన్ని బీసీ సాధికారిత సంఘం హర్షం ప్రకటించుచుండేనని,కానీ 2027 మార్చి 1 నుండి జనగణన సర్వేతో పాటుగా కుల గణన సర్వే ప్రారంభిస్తామని షెడ్యూల్ ప్రకటించడాన్ని బీసీ సాధికారిత సంఘంతో పాటుగా బీసీ వర్గాలు, సామాజిక వేత్తలు,మేధావి వర్గాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరచడం జరుగుచుండేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.

దేశవ్యాప్తంగా పదెండ్లకొకసారి జనగణన చేపట్టాల్సి ఉండగా, కరోనా కారణంగా ప్రభుత్వాలు వాయిదా వేస్తూ ముందుకు సాగడం జరిగిందని,దేశంలో చివరి సారిగా 2011లో రెండు దశల్లో జనాభా లెక్కలను సేకరించారని, సుమారు 16 ఏండ్ల తర్వాత మళ్లీ జనగణన తో పాటుగా కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని నరేందర్ అన్నారు. పదెండ్లకొక్కసారు చేపట్టాల్సిన కులగణన అని వారి కారణాలవలన కేంద్ర ప్రభుత్వం చేపట్టలేకపోయిందని,16 ఏండ్ల నుండి కులగణన జరుగలేదని,2027 మార్చి 1 నుంచి జనగణనతో పాటుగా కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ ప్రకటించడం తో బీసీ సాధికారిత సంఘంతో పాటుగా బీసీ వర్గాలు, సామాజికవేత్తలు, మేధావులు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారని నరేందర్ అన్నారు. ఇప్పటికే జనగణన జరుగక 16 ఏండ్లు కావచ్చు చుండేనని,కేంద్ర ప్రభుత్వం 2027 మార్చి 1 నుండి జనగణన తో పాటుగా కులగణన ప్రారంబిస్తామన ప్రకటన విషయంలో పునరాలోచన చేసి ఉపసంహరిం చుకుని ఈ ఏడాదే జనగణన తో పాటుగా కులగణన పూర్తి చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

# రైతు బజార్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి
చోడవరం పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న రైతు బజార్ పనులను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, రైతులకు సరైన మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు రైతు బజార్ త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరముందని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఉన్న ఏదైనా సమస్యలు వెంటనే పరిష్కరించి, నాణ్యతతో పనులు కొనసాగించాలని సూచించారు. అలాగే, రైతు బజార్ కు వెళ్లే ప్రధాన రోడ్డును కూడా పరిశీలించారు. రహదారి పరిస్థితిని పరిశీలించిన అనంతరం, రోడ్డును మరింత అభివృద్ధి చేసి, ప్రజల కు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

# ప్రతిభకు పట్టం కట్టిన కాంగ్రెస్ పార్టీ



**రాష్ట్రటీబీఎస్ఎస్ కార్యవర్గం హర్షం**

**పీసీసీ అధ్యక్షులుమహేష్ కుమార్కు ధన్యవాదాలుతెలిపిన కార్యవర్గం**

చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( టీపీసీసీ) జంబో కార్యవర్గాన్ని ప్రకటించడమే కాకుండా ప్రతిభకు పట్టం కట్టిందని ఇందుకు ఉదాహరణగా ఈ రోజు ప్రకటించిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన అనేక మందిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లోకి తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం జిల్లెల గూడా లో జరిగిన ఒక సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ నిష్ణాతులైన అనేకమంది బ్రాహ్మణ బిడ్డలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చోటు కల్పించడం అభినందనీయమని అన్నారు.
ఈ సందర్భంగా బ్రాహ్మణుల ప్రతిభను గుర్తించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ బ్రాహ్మణ సంఘాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గా డాక్టర్ నీలిమ జనరల్ సెక్రటరీగా దుద్దిళ్లశ్రీనివాస్ చకిలంరాజేశ్వరరావు కస్బా శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్ శర్మ లను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీపీసీసీనేతలు చెన్నూరి లక్ష్మీనర్సింహరావు, దేవులపల్లి రంగారావు, గూడ రాజేశ్వర రావు, గూడ జయరాం, ఊరే ప్రసాదరావు, జోగరాజు శశాంక్ మోహన్,మల్యాల వెంకటేశ్వరరావు, గూడా శ్రీధర్ రావు, గూడా నరసింహారావు, నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలిమ సెక్రటరీలుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# భోజన పథకం కార్మికుల బిల్లులు విడుదల చేయాలి



అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి
రాష్ట్ర వ్యాప్తంగా ఏడునెలలుగా పెండింగ్లో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బిల్లులు విడుదల చేయాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో పేద కార్మి కులు అర్ధకాలితో అలమటిస్తున్నారని, మళ్లీ పాఠశాలలు ప్రా రంభిస్తున్న ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం తగద న్నారు. వేతనాలు విడుదల చేయకపోతే వంట చేయడం సాధ్యం కాదని, భోజన పథకం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిందని వివరించారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందిం చాలన్నారు. రోజుకో నాణ్యమైన భోజనం వడ్డించాలని కార్మికులను ఒత్తిడి చేస్తున్న ప్రభుత్వం... వారి బిల్లులు నెలనెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువులకు అనుగుణంగా వేతనాలు పెంపు దల చేసి విద్యార్థి మెస్ చార్జి పెంచాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు గతంలో వండించిన బిల్లులు ఇంతవరకు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. ఈ విద్యా సంవత్సరంలో వంట చేయాలంటే తక్షణమే అన్ని రకాల బిల్లులు కార్మికుల ఖాతాలో జమ చేయాలని, వేతనాలు విడుదల చేయాలని, దీనిపై నిర్లక్ష్యం చేస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## డివిజన్ కార్యశాల (వర్క్షాప్) ప్రారంభం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

భారతీయ జనతా పార్టీ –హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన హుడా కాలనీలో డివిజన్ కార్యశాల (వర్క్ షాప్) సమావేశం నిర్వహించడం జరిగింది, హఫీజ్ పేట్ డివిజన్ లో బీజేపీ రాష్ట్ర , జిల్లా పార్టీ సూచన మేరకు ప్రియతమ నాయకుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల సుపరిపాలన , యోగా దినోత్సవం , డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ , ప్రపంచ పర్యావరణ దినోత్సవం , ఎమర్జెన్సీ డే , మన్ కీ బాత్, మరియు ఇతర విషయాలపై ముందస్తు కార్యాచరణ చేయడం జరిగింది , ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వినయ , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ సీనియర్ నాయకులు దేవానంద్ యాదవ్ , సత్యనారాయణ రాజు , పవన్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ,డివిజన్ బీజేపీ మహిళా నాయకురాలు నిర్మల ,కార్యదర్శి సుబ్బారావు , రాజు యాదవ్ , డివిజన్ బీజేపీ కార్యవర్గసభ్యులు రాజు గౌడ్ , ప్రభాకర్ రెడ్డి , రాంరెడ్డి , డివిజన్ బిజెపి నాయకులు పాలం శ్రీనివాస్ , నరసింహ యాదవ్ , శ్రీకాంత్ , పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి

**గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే రాములు**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల కల నిర్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అదేవిధంగా ప్రతి పేదవాడికి నెరవేర్చడంలో ప్రభుత్వ ముందు స్థానంలో ఉంటుందని అన్నారు. అదేవిధంగా అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఉమా గ్రామ ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ (ఎం పి ఓ)మాజీ సర్పంచ్ వడ్డె రాములు ఉపసర్పంచ్ సంగారెడ్డి గ్రామ పెద్దలు ఇందురుపాటి గోపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నవాబుపేట మండల అధ్యక్షుడు తలారి శేఖర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ పులుమద్ది రాములు గంజాయి సప్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి దేవయ్య తలారి మామయ్య మల్లేశం కుమార్ గోపాల్ శంకరయ్య కిష్టయ్య సంజీవులు అంజయ్య పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు డివైడర్ పక్కన పశువు తల పడి ఉంది

**- కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నాం**

**- డిఎస్పి బాలకృష్ణ రెడ్డి**

తాండూరు / జూన్ 10 :



రోడ్డు డివైడర్ పక్కన పశువు తల పడి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి తెలిపారు. తాండూరు పట్టణం నుండి వికారాబాద్ వెళ్ళే రహదారిలో, బైపాస్ రోడ్డుకు ఎదురుగా, రోడ్డు డివైడర్ పక్కన ఒక పశువు తల పడి ఉన్నదనే విషయాన్ని సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో, ఆ దారిలో వెళుతున్న వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజశేఖర్ గమనించి, వారి పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చారు. అట్టి సమాచారాన్ని పోలీసువారికి తెలియచేయగా, వెంటనే సిబిబందితో సంఘటన స్థలానికి చేరుకొని, ఆ పశువు తలను పి ఎస్ కి పంపించి, కేసు నమోదు చేసిన్నట్లు వివరించారు. అట్టి పశువు తల కొంత మంది చెప్పినట్లుగా, తాజాగా లేదని, రెండు రోజుల క్రితం కట్ చేసినట్లుగా పూర్తిగా ఎండి ఆరిపోయి, రక్తపు మరకలు లేకుండా ఉందన్నారు. ఆ తల ఆవుధా లేక ఎద్దుదా అనే విషయం నిర్ధారణ కొరకు చెంగిచెర్ల లో ఉన్న సెంట్రల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కు పంపడం జరిగిందన్నారు. ఆ తరువాత మాత్రమే ఆ తల అవుదా కాదా అనే విషయం నిర్ధారించగలము , కళ్ళతో చూసి అది ఆవుధని కానీ, ఎద్దుదని కానీ చెప్పలేమన్నారు. పశువు తల ఉన్న ప్రదేశం చూస్తే, పశువుల వ్యర్థాలు తరలించే వాహనం నుండి పడిపోయి ఉండవచ్చు అని అనిపిస్తోందని తెలిపారు.వాహనాలు తిరిగే ప్రధాన రహదారిలో ఉద్దేశపూర్వకంగా ఎవరైనా పెట్టినట్లు అయితే, వారిని ఇంకెవరైనా గమనించే అవకాశం ఉందన్నారు. పోలీసు విచారణ జరుగుతోందని, సి సి కెమెరాలు కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గుడి దగ్గర కావాలనే పశువు తల వేశారు అనేది సరికాదు, ప్రధాన రహదారిలో అట్టి తల ఉందని వివరించారు.పూర్తి సమాచారం తెలుసుకోకుండా, నిరాధారమైన వార్తలను పోస్ట్ గాని షేర్ గాని చేయవద్దని తెలిపారు.

## శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

**ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ (ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో 2వ రోజు శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ఉపాధ్యాయులుగా ఏఐఎఫ్ డిఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్ బోధించారు. ఈ సందర్భంగా అశోక్ ఓంకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ, విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పోనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన, అనాలోచిత చర్యలు చేపడుతుంది ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యునివర్సిటీ అనీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతన లేని చర్యలు చేపడుతుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ ల నిధులు 8 వేల కోట్లు బకాయిలు 3సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదనపు చెందుతున్నారు. 12 ఎస్సి గురుకులాల జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్నీ వెనక్కి తీసుకోవాలని, అదే విధంగా ఇంజనీరింగ్ ఫీజులు పెంచే ఆలోచన విధానాన్ని మానుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగా సమస్యల పరిష్కరణకై పెద్దపీట వేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని సమరశీల పోరాటాల నిర్మించాలని వారు అన్నారు.

ఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన గడ్డం నాగార్జున నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మలోతు జబ్బర్ నాయక్,జాతీయ కమిటీ సభ్యులు దక్క కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు టెంకటి కుమార్, గడ్డం శ్రీకాంత్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ రాష్ట్ర నాయకులు మార్త నాగరాజు, పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి, కీర్తన, వేణు తదితరు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో రవీందర్ యాదవ్ భేటీ

**శేరిలింగంపల్లిలోని తాజా పరిస్థితులపై కేటీఆర్ ఆరా**

**కేటీఆర్‌కి శ్రీవారి ప్రసాదం అందజేసిన రవీందర్ యాదవ్**

**విదేశీ పర్యటన అనంతరం కేటీఆర్‌తో సమావేశం**

**బలంగా పోరాడుతున్నామని వివరించిన రవీందర్ యాదవ్**

**పార్టీ కార్యక్రమాలను రవీందర్ యాదవ్ సక్సెస్ చేయడంపై హర్షం**

**ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేలా కాంగ్రెస్ సర్కార్ కుట్రలు**

**కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం - రవీందర్ యాదవ్**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్ విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. అదే విధంగా రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారి నుంచి తెచ్చిన ప్రసాదాన్ని కేటీఆర్‌కి అందజేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం కేటీఆర్ ను ఆయన నివాసంలో కలిసి అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రవీందర్ యాదవ్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ కార్యకర్తలకు సంబంధించి రవీందర్ యాదవ్‌ను అడిగారు. కాంగ్రెస్ సర్కార్ తీరుపై శేరిలింగంపల్లిలో బలంగా పోరాడుతున్నట్లుగా రవీందర్ యాదవ్ కేటీఆర్‌కు వివరించారు. స్థానిక సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తూ జనం పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. అంతేకాదు పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్తున్నట్లుగా వివరించారు. రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మరింత ముందుకు దూసుకువెళ్లాలని కేటీఆర్ సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు చేస్తుందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ ను అంతర్జాతయ స్థాయిలో పెంచడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని రవీందర్ యాదవ్ కొనియాడారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కొడంగల్ మండలం రావులపల్లి గ్రామం లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు.అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ విజయ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు లియాఫీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రమాణ స్వీకారం చేయనున్న పి ఎస్ టి లు, సభ్యులు**




దేవరకొండ నీలగిరి వార్త

లియాఫీ దేవరకొండ శాఖ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం స్థానిక పి పి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగనున్నట్లు పి ఎస్ టి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నూత నంగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని తెలిపారు. అధ్య క్షులుగా ఏనుగుంటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బద్దెల సత్య నారాయణ ,కోశాధికారిగా బాలగోని నిరంజన్ గౌడ్ లతోపాటు కార్యవర్గం నియమతులై ప్రమాణస్వీకారం చేయ నున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి లియాఫీ సభ్యులు హాజరుకావాలని తెలిపారు.

## గోవదకు పాల్పడుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్**




తాండూరు / జూన్ 10 :

గోవదకు పాల్పడుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి 10:30 గంటలకి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో తెలియని కొంతమంది దుండగులు గోమాత తలనర్కి పారవేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మా పార్టీ నాయకులు హైదరాబాద్ రోడ్డు మార్గంగా వికారాబాద్ వెళుతున్న సందర్భంలో గమనించి వెంబడే పోలీసులకు సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. ఒకవైపు గోవధ నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతని నరికి ఆ దేవాలయ సమీపంలో రోడ్డుపైన పారవేయడం చాలా దుర్మార్గమైన చర్యగా భావిస్తూ ఇట్టి దుస్సంఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంబడే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## రాష్ట్ర అటవీ ,దేవాదాయ శాఖ మంత్రిను కలిసిన భీమ్ భరత్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

షాబాద్ మండలం కొమర బండ గ్రామంలో నీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ , ఆలయ కమిటీ మెంబర్స్ చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ఆద్వర్యంలో కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది కావున ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం సిజిఎఫ్ నిధులు మంజూరూ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సుమర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం అందజేశారు ...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ఆలయకమిటీ చైర్మన్ వెంకటయ్య , మాధవ రెడ్డి , సత్యనారాయణ , రాణి నరహర చారి , ఆయా గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్ సునీత సత్తయ్య , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

**- సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి**

**- జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి**

**- టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు**

– కామారెడ్డి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కె దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ పాల్గొన్నారు.

## దేవరకొండ మండల ఆర్ఎంపీ డాక్టర్లతో సమావేశం

**ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు**



దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ వైద్యులు పనిచేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీనివాసరాజు అన్నారు.సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రాజు మంగళవారం దేవరకొండకు విచ్చేసి దేవరకొండ మండలంలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్స్ కి మనం ఎలాంటి ట్రీట్మెంట్ చేయాలి ఎలా చేయాలి పేషెంట్‌కి అవసరమైన ప్రథమ చికిత్స చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లాలని తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితిలో మన అర్హతకు మించి వైద్యం చేయరాదని దేవరకొండ మండలంలోని ఆర్ఎంపీ డాక్టర్లకు ఒక సూచన చేశారు, ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం దేవరకొండ మండల అధ్యక్షులు మలిపెద్ది లక్ష్మీనారాయణ ఆర్ఎంపి , ప్రధాన కార్యదర్శి ఎం డి రిజ్వాన్ ఆర్ఎంపి , దువ్వ వెంకటేశ్వర్లు కోశాధికారి , ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి ఆర్ఎంపి గారు, రాజేశ్వరరావు ఆర్ఎంపి , రూప్ సింగ్ ఆర్ఎంపి ,రత్న రావు ఆర్ఎంపి, సయ్యద్ అక్బర్ ఆర్.ఎం.పి బాబా ఆర్.ఎం.పి, హనుమంత్ ఆర్ఎంపి కుమారస్వామి ఆర్ఎంపి రాజేష్, ఆర్ఎంపి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులతో సమావేశం



దేవరకొండ నీలగిరి వార్త

వీధి వ్యాపారులతో కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ ఏర్పాటు చేయడం ద్వారా వీధి వ్యాపారులు ఆర్థికంగా బలోపేతం అవుతారని దేవరకొండ పురపాలక కమిషనర్ వై. సుదర్శన్ అన్నారు. దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయము నందు మంగళవారం వీధి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు నుండి పొందే రుణాలను గ్రూపులుగా ఏర్పడి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి సమావేశం లో వీధి వ్యాపారులతో కామన్ ఇంట్రెస్టెడ్ గ్రూప్స్ సంఘాలు ఏర్పాటు చేయడం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో మున్సిపల్ కమిషనర్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది సక్రు నాయక్, మెప్మా సిబ్బంది జగమంతు, ఆర్‌పిలు మరియు వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

## అన్నపూర్ణ జయమ్మకు బేషరత్గా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త : జూన్ 10/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్




మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో హరిజనవాడ దొమ్మరి బజారులో అన్న పూరి జయమ్మ కు ఇందిరమ్మ ఇండ్లు లిస్టులో ఆమె పేరు రానందున మంగళవారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్న పూరి జయమ్మ కు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం చాలా విచారంగా ఉందని వారన్నారు అన్న పూరి జయమ్మ ఎస్సీ దొమ్మరి కులం ఆమె భర్త గత 17 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగినది అప్పటికి జేయముకు ఇద్దరు పిల్లలు జన్మించినారు ఆ ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటూ పాత ఇనుము షాపులో పాత.సామాన్లు వేరువేతకు రోజువారి కూలికిపోయి పిల్లలని చదివించుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నది పోయిన సంవత్సరం వచ్చిన తుఫాన్ లో ఆమె ఉన్న రేకుల కప్పు కూలిపోయి ఉన్నది అప్పటినుండి ఆమె పక్కన కప్పు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నది ప్రజా పరిపాలనలో ఆమెకు ఇందిరమ్మ ఇల్లు కావాలని 6 గ్యారంటీల్లో భాగంగా ఆమె దరఖాస్తు చేసుకున్నది దరఖాస్తు చేసినటువంటి ఆమెకు రిసిప్ట్ కూడా ఇవ్వటం జరిగింది కానీ యాదగిరి పల్లి.గ్రామానికి అధికారులు వచ్చి ఇంటింటి సర్వే చేసినప్పుడు ఆమె ఇంటికి పోకుండా ఆమెను సర్వే చేయకుండా లిస్టులో పేరు లేకుండా చేసినారు లిస్టులో పేరు ఉన్నది లేనిది కూడా జయము తెలవదు అని వారన్నారు.అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయి నాకు రావడం లేదని తెలుసుకొని తెలుసుకొని సబ్ కలెక్టర్ ని కలవడం జరిగినది జయమ్మకు వేరే సిరాస్తులు లేవని ఆమె ఒంటరి మహిళలని ఆమె కష్టంతో ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ రోజువారి పని చేసుకుని జీవనం వెళ్ళ భూచ్చుతున్న అన్నపూర్ణ జయమ్మకు బె షరతుగా ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసినారు.

## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

**- సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి....**

**- జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి....**

**-టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు.....**



నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్....

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ప్రాణాలు తెచ్చి ఇవ్వగలరా !

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**



నీలగిరి వార్త,హుజూర్ నగర్

క్రికెట్ మ్యాచ్ లు,బోలె బాబా ల ప్రదర్శనలు,సినిమా వేడుకలు ఇటువంటి ఎన్నో సందర్భాలలో మన భారతదేశం లో జనం భారీగా కదలి వచ్చే ప్రదేశాలకు చట్టపరంగా అనుమతులు ఇవ్వడం ప్రభుత్వ అధికారుల బాధ్యత.ప్రాణాలు పోయిన తర్వాత హడావుడి చేసే ప్రభుత్వాలు ప్రాణాలను తెచ్చి ఇవ్వగలదా అని టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తన ఆవేదనను వ్యక్తం చేశారు.

సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ గ్రామీణ హమాలీల సమావేశంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెలలో బోలె బాబా తొక్కిన మట్టి కోసం,ఆయన పాదాలు తాకిన ధూళి కోసం భక్తులు ఆరాటంపడుతూ తొక్కిసలాటలో దాదాపు 121 మంది మృతి చెందినా బాబా అడ్రస్ లేదని, ఆయనకి క్లీన్ చిట్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం పనికిరాని బోలె బాబా ఒక్కరికైన



ప్రాణం పోయగలడా?అని,ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులు అడుగుతున్నారని అన్నారు.క్రికెటర్ లోని క్రికెటర్ ఆటగాళ్లని, సినిమా హీరోలని బాబాల్ని కాపాడే ప్రభుత్వాలు ప్రజలకి ప్రాణం పోయగలరా? ఒకసారి ఆలోచించాలని రోషపతి అన్నారు.

ఇప్పటికైనా చట్టపరంగా పర్మిషన్ ఇచ్చే పోలీస్ వ్యవస్థపై ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తెచ్చినా పర్మిషన్ ఇవ్వకుండా సామర్థ్యం గుర్తించి పరిమిషన్ ఇవ్వాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని,ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ హమాలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి నెలకి 5,000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,అర్హులైన హమాలీలకి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని రోషపతి డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే జూలై 9న,దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకుడు గుండె బోయిన వెంకన్న యాదవ్, హమాలి యూనియన్ నాయకులు శంభయ్య, మట్టయ్య, రామయ్య, వెంకటేశ్వర్లు, సైదులు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 21వ వార్డు అధ్యక్షుని నియామకం

**నియామక పత్రం అందజేసిన ధూళిపాల శ్రీనివాసరావు**

నీలగిరి వార్త,హుజూర్ నగర్

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని 21వ, వార్డు అధ్యక్షుడిగా కర్నే కృష్ణ ను నియమిస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజక వర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు మంగళవారం పట్టణంలోని బిసి భవన్‌లో నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బిసిలంతా ఐక్యతతో ముందు కొనసాగాలని,దానిలో భాగంగానే నాయకత్వాన్ని పెంచే విధంగా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.నిర్మాణంలో భాగంగా బిసి యువత,బిసి మహిళా నాయకత్వాన్ని హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. సామాజికంగా,రాజకీయంగా బిసి లకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకు బిసి నాయకత్వం సిద్ధంగా ఉండాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహా చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడు కడియం అశోక్,వార్డు అధ్యక్షుడు కొత్తూరు బ్రహ్మచారి,బండి నాగేశ్వరరావు,శెట్టి శ్రీనివాస్,రావినూతల ఇందిరమ్మ, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్,ఎస్.కె.అనీఫ్, గంజి శివ,ఉపతల లక్ష్మణ్,కీతా సుధాకర్, కొట్టు శేఖర్,ఓరుగంటి మధు,జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ యేకుల రాజారావు**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఏకుల రాజారాం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్ గా మార్కెట్ కమిటీ చైర్మన్గా కొనసాగిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే దేవరకొండ లాంటి గిరిజన ప్రాంతానికి మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు భూతం సైదులు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోగిని చంద్రమౌళి, నియోజకవర్గ నాయకులు రెడ్డి మల్ల రవి, కోడి రెక్క చెన్నయ్య, చలి చీమల పర్వతాలు, దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు అనిమల్ల సురేష్, డిండి మండల అధ్యక్షులు నారీమల్ల మల్లేష్, పి.ఏ పల్లి మండల ప్రధాన కార్యదర్శి మండలి జోజి రాకేష్, ముల్లగిరి రాకేష్, బయ్య శ్రీనివాస్,గోరేటి అంజయ్య, చేపూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఈదులగూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం




నీలగిరి వార్త/ జూన్ 10 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమతా ఆదేశాల మేరకు 10/06/2025 నుండి 17/06/2025 వరకు నిర్వహించే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమ0 మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి పాల్గొని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అంగన్వాడీ కేంద్రాలలో అందించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు అనంతరం సెక్టర్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పిల్లల యొక్క మైండ్ డెవలప్మెంట్ 0.-5 సంవత్సరాల వయసులోనే 95% డెవలప్మెంట్ జరుగుతుందని ఆ సమయంలో పిల్లల మెదడుకు ట్రేస్ కలగకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటుకు ధీటుగా ప్రీస్కూల్ మెటీరియల్ సప్లై చేయడం జరిగింది ఆ యొక్క మెటీరియల్ తో అంగన్వాడీ టీచర్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా పిల్లల యొక్క మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుంది అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఆకుకూరలతో లేదా కూరగాయలతో కూడిన పప్పు వండి భోజనం ఇవ్వడం జరుగుతుంది అలాగే సాయంత్రం స్నాక్స్ మురుకులు అందించడం జరుగుతుంది. ఇందువలన పిల్లల యొక్క ఆరోగ్య పోషణ స్థితి ఎంతో మెరుగుపడుతుంది అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆలనా పాలన అమ్మను మరిపించేలా అంగన్వాడీ టీచర్ హెల్పర్ చూసుకుంటారు వారి యొక్క మేధో వికాసానికి మరియు సాంఘిక అభివృద్ధికి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు చేపిస్తూ ప్రతి నెల పిల్లల పోషణ స్థితిని అంచనా వేస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితి మెరుగు పడేలా పోషకాహారం అందించడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ప్రతి పిల్ల వాళ్లను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని వివరించారు తదుపరి అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లాలు నాయక్, %వా.న.+% సభ్యులు, %ూామీాజ% సభ్యులు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, %జన%. రామానుజమ్మ, అంగన్వాడీ హెల్పర్స్, గ్రామస్తులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ఎద్దు విలువ 80 వేల రూపాయలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్న రైతు వావిళ్ళ నరసింహ**

**ఎద్దు మృతితో దిక్కుతోచని స్థితిలో రైతు**



డిండి దేవరకొండ నీలగిరి వార్త

విద్యుత్ షాక్‌తో తన ఎద్దు మృతి చెందిందని డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామానికి చెందిన వావిలా నరసింహ తండ్రి కృష్ణయ్య మంగళవారం తెలిపారు. తనకున్న పొలం ఎడ్లతో దున్ను కొని వ్యవసాయం చేసే రైతునని ఉన్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో తన పరిస్థితి అయోమయంగా మారిందని అన్నారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే తన ఎద్దు మృతి చెందిందని ఎద్దు విలువ 80,000ఉంటుందనిప్రభుత్వంఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఘనంగా గంగిడి జన్మదిన వేడుకలు



నాంపల్లి నీలగిరి వార్త జూన్ 10:

మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకి పండ్లు మరియు బ్రేడ్స్ పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, మంటిపల్లి శ్రీశైలం,ప్రధానకార్యదర్శి పొలగోని శ్రీకాంత్, పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్,ఉగ్గపల్లి యాదయ్య,పొలగోని నాగరాజు, ధరమ్ సింగ్, డాక్టర్ భవాని సాగర్, ఆశ వర్కర్స్, స్టాప్ నర్సులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు



దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాదులోని రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో మంగళవారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు డాక్టర్ ఏకుల రాజారాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రివర్గంలో చోటు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏకుల సురేష్, మేడ సైదులు ,బోయిని చంద్రమౌళి ,రెడ్డి మల్ల రవి, మండల జోజి, తదితరులు ఉన్నారు

## ప్రముఖ సేవా తత్పరుల కుమారుడు ధీరజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు



నీలగిరి వార్త:-

ప్రముఖ సేవా తత్పరులు వి బి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజు మడిపడిగే ప్రథమ పుత్రుడు మడిపడిగే ధీరజ్ జన్మదిన పురస్కరించుకొని నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వి బి జి ఫౌండేషన్ తరపున ఎన్నో పేదవాళ్ళకు కార్యక్రమాలు చేస్తున్నారు ఈ పరంపర కొనసాగాలని బాలకృష్ణ తెలియజేయడం జరిగింది.

## చిన్నారి "కెంచ శివాన్ష్" మొదటి జన్మదిన వేడుకలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపెల్లి లో జరిగిన చిన్నారి "కెంచ శివాన్ష్" మొదటి జన్మదిన వేడుకలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మ్యాకల ఎల్లన్న సెస్ డైరెక్టర్ దేవరాజం మాజి సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాజీ ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ మాజీ సర్పంచులు మల్లేశం సుమన్ దేవరాజు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మా%శీ%డ్లు మాజీ సెస్ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ పర్శరాములు గోస్కుల వేణు తదితరులు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

## పలు రెస్టారెంట్లలో ఆకస్మిక దాడులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి.రోహిత్ రెడ్డి , ఎస్.శ్రీషిక ,పి.స్వాతి, ఎన్.జగన్నాథ్ లతో కూడిన బృందం సదాశివ నగర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో గల వైష్ణవి ఫ్లోర్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి మరియు జొన్న పిండి ప్రాసెస్ చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటువంటి పిండి బస్తాల పై ఈగలు ఉండటం, గోడలు మరియు పై కప్పు పై బూజుతో కూడిన దుమ్ము ధూళీలు ఉండడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే సుమారు 28 లక్షల ఐదువేల రూపాయల విలువ కలిగిన 42,500 కిలోల లేబుల్ మరియు ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేయడం జరిగింది, మరియు అనుమానిత శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపడం జరిగింది మరియు ఎఫ్ఎస్ ఎస్ ఎస్ ఏ చట్టం 2006 ఉల్లంఘించినందుకుగాను వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం నోటీసులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి మండలంలో గల ఎన్ హెచ్ 44 మరియు ఎన్ హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్ మరియు వైష్ణవి ఇంటర్నేషనల్ హెూటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా వెజ్ అండ్ నాన్ వెజ్, ఉడికినవి మరియు పచ్చివి అన్నీ ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను మరియు అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గుర్తించడం జరిగింది. పర్ణిక ప్యాలెస్ హెూటల్ లో గల స్టోర్ రూమ్ నందు సుమారు 45 వేల రూపాయల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడి సరుకులు, ఎక్స్పైరీ అయినటువంటి తేనె, ఫ్రూట్ పుల్స్ మరియు పురుగులతో కూడినటువంటి బియ్యం,మిల్ మేకర్, ధనియా పొడి, మరియు ఇతర పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హెూటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా, ఎన్ హెచ్ 7రోడ్‌లో గల వైష్ణవి ఇంటర్నేషనల్ బార్ అండ్ రెస్టారెంట్ హెూటల్లో సుమారు 17వేల రూపాయల విలువగల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడినటువంటి మాంసము, 10 కిలోల గోధుమపిండి మరియు పది కిలోల ప్రాన్స్ ను, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది మరియు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తెల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్‌ఫోర్స్‌అధికారులుసూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకుఅందుబాటులోఉంటుందని తెలిపారు.

## వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు





**వరంగల్ సిటీ నీలగిరి వార్త**

మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు 21 వ డివిజన్ ఎల్బీనగర్ పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ నిర్వహణలో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరం మరియు కంటి పరీక్షలు హెచ్ఆర్ బి కే భాను ప్రకాష్ ఇండియన్ క్లాసికల్ యాక్టివేషన్ అండ్ నేచురపతి నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కుసుమ సతీష్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ 21 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ధూపం సంపత్ గారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ఎల్బీనగర్ పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియా కావున ఈ అవకాశాన్ని పేద మధ్య తరగతి వారికి ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం మరియు వాటికి సహకరించిన వాసన్ ఐ కేర్ హెచ్. ఆర్. బి.కే. భానుప్రకాష్ ఇలాంటివి ఇంకా నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోషికొండ సుధాకర్, గోరంట్ల రాజు, ఆకెన వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, కోమాకుల నాగరాజు, బింగి మహేష్, స్వర్గం దశరథం, గాదె ప్రభాకర్, బాకం హరిశంకర్, మార్టిన్ లూథర్, అపురూప సాయి, నోముల రతన్, కోటా సతీష్, కందుకూరి శ్రీనివాస్, గాదే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.**

ధర్మసాగర్ మండల కేంద్రంలో రెడ్డి రైతు పొదుపు సహాయ సహకార సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణాన్ని రెండు, మూడు అంతస్తులలో మహిళలకు, కుల సంఘానికి, రైతులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తున్నాని, త్వరలోనే మరో 10లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ధర్మసాగర్ రెడ్డిలకు మంచి గుర్తింపు ఉందని అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా కుల సంఘంగా అందరూ ఒక్కటిగా నిలవాలని సూచించారు. 6నెలలో భవన నిర్మాణం పూర్తి చెసి ప్రారంభోత్సవం చేసుకోవాలని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్ల నిధులు తీసుకువచ్చానని, మార్చి 16న సీఎం రేవంత్ రెడ్డి గారు స్వయంగా వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, దానికి మీ అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, రెడ్డి కులస్తులు, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను ప్రోత్సహిస్తున్న కార్పోరేటర్ చందన పూర్ణచందర్



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ వరంగల్ తూర్పు కళాశాలలో ప్రవేశం గురించి వరంగల్ 42 వ డివిజన్ కార్పోరేటర్ చందన పూర్ణచందర్ వరంగల్ తూర్పు కళాశాలలో ప్రవేశం పొందాలనీ , ఈ కళాశాల అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పింస్తుందనీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు అందరూ అంకిత భావంతో పనిచేస్తారని తెలియజేస్తూ కళాశాల ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలనీ అందుకు తనవంతు కృషి చేస్తానన్నారని కళాశాల ప్రిన్సిపల్ డా|| రాధిక తెలియజేసారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొని ప్రవేశాల కొరకు 7995010683,7702676584 ఈ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు .

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన మిల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

మిల్స్ కాలనీ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బొల్లం రమేశ్ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసి మొక్క అందజేశారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠ పెంచేలా విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలని సీఐకి సీపీ సూచించారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

పోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివ కృష్ణ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ భుజాలపై సీపీ చేతుల మీదుగా నక్షత్రాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### నగర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయి పరిశీలన.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగర పరిధిలోని భద్రకాళి బండ్ తో పాటు బి ఆర్ నగర్, మడికొండ, కడిపికొండ, గోకుల్ నగర్ ప్రెసిడెన్సీ స్కూల్, రాజాజీ నగర్ కల్వర్టు తదితర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పైన 90% పనులను పూర్తి చేయడం జరిగిందని, డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఫినిషింగ్ వర్క్, గ్రానైట్ వర్క్, లైటింగ్ తో పాటు ఎంట్రెన్స్ గేట్ పనులను వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంధం చెరువు ప్రాంతంలోని రోడ్డు పనులు, సుబేదారి ప్రాంతంలోని డొమినోస్ వద్ద కొనసాగుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు, బి ఆర్ నగర్ లో స్మార్ట్ సిటీ అంతర్గత రోడ్ పనులను కడిపికొండ, మడికొండ ప్రాంతాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ములుగు రోడ్డు ప్రాంతం లో రోడ్డు నిర్మిత పనులు గోకుల్ నగర్ లో తిరుమల బార్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డిఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి లక్ష్మారెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు జరగాలి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### వాహన షెడ్డు ను ఆకస్మికం గా తనిఖీ చేసిన మేయర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు జరగాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.జీ డబ్ల్యూ ఏం సి హన్మకొండ లోని బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మేయర్ మంగళవారం ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త తరలింపు వాహన మరమ్మతులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతంగా మరమ్మతులు చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మరమ్మతులకు గురైన 41 స్వచ్ఛ ఆటోలు, 9 ట్రాక్టర్లు, 4 డంపర్ పెసర్లు, 4 జెసిబిలు, 2 హిటాచీలు, 4 కాంపాక్టర్ల కు వారంలోగా మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని రిపేరింగ్ కోసం షో రూమ్ వెళ్లిన పెద్ద వాహనాల మరమ్మత్తుల స్థితిగతులను తెలుసుకొని త్వరితంగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. స్వచ్ఛ ఆటో లకు అమర్చిన మైకులు సరిగా పనిచేస్తున్నాయో లేవో పరిశీలించి అవసరం మేరకు రిపేర్లు చేయించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించిన కార్యక్రమాలను స్వచ్ఛ ఆటో మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చెత్త తరలింపు లో జాప్యం కలుగకుండా చూడాలని, ఒకవేళ వాహనాలు మరమ్మత్తులకు గురి అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టడానికి నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో ప్రణాళిక బద్ధంగా ఫాగింగ్ చేపట్టాలని ఈ సందర్భం గా మేయర్ సిఎం హెచ్ ఓ ను ఆదేశించారు. 100 రోజుల కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా వాహనాలు అన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈఈ మహేందర్ డిఈ శివానంద్ ఏఈ లు సంతోష్ కుమార్ ఫణి, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు.



